మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 186 | ఆదివారం 04 - 01 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




3లో..

# యువతను మింగేస్తున్న నిరుద్యోగ వలయం

- నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన
- దేశ భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళన








డెస్క్, జనవరి 3 మనగళం, :దేశవ్యాప్తంగా చదువు పూర్తిచేసిన యువత ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగమే. డిగ్రీలు, పీజీలు, ఇంజినీరింగ్, మెడిసిన్, ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన లక్షల మంది యువత ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఒకప్పుడు చదువు అంటే భవిష్యత్తుకు భరోసా అన్న భావన ఉండేది. కానీ ఇప్పుడు అదే చదువు ఉపాధికి దారి తీస్తుందా? అనే ప్రశ్న యువత మనసుల్లో బలంగా వినిపిస్తోంది. కుటుంబాలు అప్పులు చేసి చదివించిన పిల్లలు, ఉద్యోగం లేక ఇంటికే పరిమితమవుతున్న దృశ్యాలు సాధారణమైపోతున్నాయి.ప్రభుత్వ ఉద్యోగాల విషయానికి వస్తే యువత ఆశలు మరింతగా చిదిమిపోతున్నాయి. నోటిఫికేషన్లు ఆలస్యంగా రావడం, వచ్చినా నియామక ప్రక్రియ పూర్తి కాకపోవడం, కోర్టు కేసులు, వాయిదాల మధ్య యువత జీవితం గడిచిపోతోంది. ఒక నోటిఫికేషన్ కోసం మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు సిద్ధమయ్యే యువత, చివరికి ఫలితం లేకుండా నిలిచిపోతున్నారు. ఈ నిరీక్షణలో వయస్సు మించిపోవడం, కుటుంబ ఒత్తిడి పెరగడం, మానసిక ఒత్తిళ్లు తీవ్రమవుతున్నాయి.పోటీ పరీక్షల సంస్కృతి యువత జీవితాలను పూర్తిగా మార్చేస్తోంది. ఉదయం నుంచి రాత్రి వరకు పుస్తకాల మధ్యే జీవితం సాగుతోంది. కోచింగ్ సెంటర్లు, పరీక్షా ఫీజులు, ప్రయాణ ఖర్చులు కలిసి యువతపై ఆర్థిక భారం మోపుతున్నాయి. అయినా సరే ఉద్యోగం దక్కుతుందన్న గ్యారంటీ లేదు. ఈ పరిస్థితి యువతలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. చదువు చేసినా నిరుద్యోగమేనా? అన్న భావన బలపడుతోంది.ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు ఉన్నా అవి యువత ఆశలను నెరవేర్చడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తక్కువ జీతాలు, ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల యువత ఆర్థికంగా నిలదొక్కుకోలేకపోతోంది. చదువుకు పెట్టిన ఖర్చు తిరిగి రాకపోవడం, కుటుంబ బాధ్యతలు పెరగడం యువతను మరింత ఒత్తిడిలోకి నెట్టేస్తోంది. 2 లో..

## అమరజీవి కుశాల్ కుమార్



మనగళం, కర్నూలు సిటీ : రోడ్డు ప్రమాదంలో మృతి కర్నూలు నగరం, కప్పల్ నగర్ కు చెందిన కుశాల్ కుమార్ (16) అవయవాలు దానం చేసి అమరజీవి అయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి హైవే లో (టీడ్కో సమీపాన) ఎదురెదురుగా బైకులు ఢీకొన్న ప్రమాదంలో యల్లారెడ్డి (63) 2 లో..

## జంగమలు ఐక్యత చాటుకోవాలి

- రాష్ట్ర అధ్యక్షుడు జేపీ మల్లికార్జునయ్య



మనగళం, కర్నూలు సిటీ : జంగమలు ఐక్యత చాటుకోవాలని, అప్పుడే మన సమస్యలు పరిష్కారం అవుతాయని జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జేపీ మల్లికార్జునయ్య పిలుపునిచ్చారు. కర్నూల్ టౌన్ మరియు రాష్ట్ర జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కర్నూలు జిల్లా పరిషత్ ప్రాంగణంలోని ఎంపీపీ హాల్ కర్నూల్ లో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను అధ్యక్షులు మల్లికార్జునయ్య, టౌన్ కమిటీ 2 లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..



జనవరి 3 మనగళం, : ఛత్తీస్‌గఢ్లోని సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మొత్తం 14 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. సుక్మా జిల్లాలో 12 మంది మావోయిస్టులు చనిపోగా, బీజాపూర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతిచెందారు.మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా రిజర్వ్ గార్డ్ బలగాలు శుక్రవారం సాయంత్రం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలోని అడవుల్లో మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరిపాయి. 2 లో..

## భూ సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయాలు



- ప్రజల సంతృప్తి పెంపే లక్ష్యంగా కార్యాచరణ
- రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- నంద్యాల జిల్లా కలెక్ట రాజకుమారి

మనగళం, నంద్యాల : భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి 2 లో..

## నంద్యాల పార్లమెంట్... ఓ చరిత్ర

- ఈ స్థానం నుంచి అతిరథమహారథులు ఎన్నిక
- చరిత్ర సృష్టించిన మహనీయులు
- అదేబాటలో ముందుకు సాగుతున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్లమెంట్ గళం విప్పిన వైనం
- నంద్యాలతోపాటు జాతీయ సమస్యలకూ పరిష్కారం చూపిన శబరి



మనగళం, నంద్యాల : నంద్యాల పార్లమెంట్ అంటేనే ... ఓ చరిత్ర. ఈ స్థానం నుంచి అతిరథమహారథులు ఎన్నికయ్యారు. నంద్యాల కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. భారత పార్లమెంట్ కు నంద్యాల పార్లమెంట్ నుంచి ఎన్నికైన నీలం సంజీవరెడ్డి ఏకంగా రాష్ట్రపతిగా సేవలందించారు. అదేవిధంగా ఇక్కడి నుంచి ఎంపీగా ఎన్నికైన పీవీ నరసింహారావు ప్రధాన మంత్రిగా తన ప్రత్యేకతను చాటారు. ఇంకో నేత పెండేకంటి 2 లో..

## అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



- కర్నూలు, కడప జిల్లాలకు చెందిన 37,752 మంది రైతులకు రూ. 128. 33 కోట్లు
- కర్నూలు జిల్లాలోనే 31,352 మంది రైతులకు రూ. 99. 92 కోట్లు జమ
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు

2 లో..

# నంద్యాల పార్లమెంట్... ఓ చరిత్ర

వెంకటసుబ్బయ్య గవర్నర్ గా తన సేవలు అందజేశారు. దేశ, రాష్ట్ర ప్రజల మన్ననలు పొందారు. ఇలా అనేక మంది ప్రముఖులను పార్లమెంట్ కు పంపిన ఘనత నంద్యాలకే దక్కింది. ఆ ప్రముఖులు చూపిన ఆదర్శ బాటలో ముందుకు సాగుతున్నారు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. నంద్యాల పార్లమెంట్ కీర్తి ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికీ తీసుకెళ్లారు. అనునిత్యం ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగుతూ ప్రజల సమస్యలపై భారత పార్లమెంట్ లో గళమెత్తి పరిష్కారానికి తనవంతు పాటుపడతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. పార్లమెంట్ లో 2025లో అటెండెన్స్ 88 శాతం, డిబేట్స్ 13, ప్రశ్నలు 123 సంధించారంటే ఎంపీ నిబద్ధత ఇట్టే అర్థం అవుతుంది. రైల్వే కూలీలకు సామాజిక భద్రత, బోయ వాల్మీకులను ఎస్. టీ. జాబితాలో చేర్చండని ప్రస్థావించారు. పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ కవరేజ్ కోసం పార్లమెంట్ లో తన వాణి వినిపించారు. ముఖ్యమైన ప్రశ్నలు, ఎన్ ఎల్ ఈ ఎం మందుల లభ్యత, మాజీ సైనికుల సంక్షేమం, పీఎంకే ఎస్ వై కింద నీటి ప్రాజెక్టుల పునరుద్దరణ, మేరీ సక్ మొబైల్ ఇలా అనేక సమస్యలను భారత పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. అదేవిధంగా వైసీపీ నాయకులు టీడీపీ మహిళా ప్రజా ప్రతినిధులపై చేసిన ఆరోపణలపై నిలదీశారు కూడా. రైల్వే సమస్యలపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లేవనెత్తిన సమస్యలపై అభినందనలు వెల్లువెత్తాయి. ప్రత్యేకించి నంద్యాల మీదుగా పగటిపూట రైల్ ఏర్పాటు చేయించడంపై జిల్లా ప్రజలు, నాయకుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమైన విషయం తెలిసిందే. నంద్యాల పార్లమెంట్ నుంచి ఎన్నికైన మహనీయుల బాటలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సైతం ముందుకు సాగుతూ అందరిమన్ననలు పొందుతున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు నంద్యాల ప్రజలు, నాయకులు, బైరెడ్డి అభిమానులు

# భూ సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయాలు

అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో భూసమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో కలిసి రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. వివిధ రకాల భూ సమస్యలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధి విధానాలను జారీ చేసిందన్నారు. ఈ విధానాల అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి బాధ్యతలను అధికారులకు కేటాయించినట్లు తెలిపారు. భూసమస్యల పరిష్కారానికి అధికారుల వారీగా కేటాయించిన బాధ్యతలను వివరించారు. జిల్లా కలెక్టర్ నిషేధిత భూముల జాబితాలో భూములను చేర్చడం జరుగుతుంది. జాయింట్ కలెక్టర్ ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్పు, 22–ఏ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించిన భూములపై ఆర్డీఓ ఉత్తర్వులపై 30 రోజులలో అప్పీల్ పరిష్కారం. ఆర్డీఓ (రెవెన్యూ డివిజనల్ అధికారి) భూ వర్గీకరణ మార్పులు, 22–ఏ నిషేధిత భూముల జాబితా నుండి భూముల తొలగింపు, డిస్ప్యూట్ రిజిస్టర్‌లో చేర్పులు / తొలగింపులు, రీసర్వే పూర్తైన గ్రామాల్లో సవరణలు (విస్తీర్ణ సవరణలు, సర్వే రికార్డుల మార్పులు, పట్టాదారు పేరు మార్పు, భూ వర్గీకరణ మార్పులు). తహసీల్దార్ : కోర్టు ఉత్తర్వుల అమలు, సర్వే నంబర్ల చేర్పులు, మార్పులు, నోషనల్ ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు, జీరో ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు, డూప్లికేట్ సర్వే నంబర్ల తొలగింపు. ఇక భూ సమస్యల పరిష్కారానికి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేందుకు జీఎస్డబ్ల్యూఎస్ ద్వారా ఐదు కొత్త రెవెన్యూ సేవలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అందిస్తున్న కొత్త రెవెన్యూ సేవలను కలెక్టర్ వివరించారు. కోర్టు ఉత్తర్వుల ఆధారంగా మ్యుటేషన్, 2000 సంవత్సరానికి ముందు నమోదైన లావాదేవీలకు మ్యుటేషన్, అసైన్డ్ భూముల వారసులకు (ఇతర వారసత్వంతో పాటు) మ్యుటేషన్, తప్పిపోయిన / నకిలీ సర్వే నంబర్లను చేర్చడం లేదా తొలగించడం, ఒక పట్టాదారుడికి ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు ఉన్న చోట ఖాతాల తొలగింపు, అలాగే మరణించిన వ్యక్తుల భూములను చట్టబద్ధంగా నమోదు చేసి అనవసర ఖాతాల తొలగింపు. భూసమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువుల్లో సమస్యలు పరిష్కరించి ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



మనగళం, కోడుమూరు : రైతు శ్రేయస్సే తమ ప్రభుత్వ ధ్యేయం అని, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అన్నదాతకు అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉల్లి పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందించే కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, టి.జి.భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలు రావడం వల్ల రైతులు తీవ్రమైన పంట నష్టం, ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం, వారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా రైతుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం సుమారు రూ.130 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఉల్లి రైతులకు హెక్టారుకు రూ. 50,000 ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగిందని, చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే దాదాపు రూ. 130 కోట్లు మంజూరు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణ అని, రాష్ట్ర అభివృద్ధికి నీటి పారుదల, వ్యవసాయ రంగాలు అత్యంత కీలకమన్నారు. 2014-2019 కాలంలో వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలకు “స్వర్ణ యుగం“గా మంత్రి అభివర్ణించారు. ఆ సమయంలో దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసమే రూ. 50 వేల కోట్ల ఖర్చు చేసి శరవేగంతో ముందుకు తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగం లో 7-8 % ఉన్న జిడిపి ని 17 శాతం వరకు తీసుకొని వెళ్లి దేశంలోనే వ్యవసాయ రంగం అగ్రగామిగా నిలిచిందన్నారు. 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ రెండు ముఖ్యమైన శాఖలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఇరిగేషన్ రంగానికి ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్క ఎకరాకు నీరిచ్చే విధంగా ఇరిగేషన్ రంగాన్ని ముందుకు తీసుకెళ్తాం అన్నారు. ఎవరూ ఊహించని విధంగా బంపర్ క్రాప్ (అధిక దిగుబడి) వచ్చినందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా తాను చాలా సంతోషిస్తున్నానన్నారు. కానీ పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. తాను వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకున్న తర్వాత మొట్టమొదటిగా మిరప పంటకు ధర పడిపోయిందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని ‘మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‘ ఏర్పాటు చేసి, మార్కెట్‌ను స్థిరీకరించి మిర్చి రైతులను ఆదుకున్న ప్రభుత్వం తమది అని మంత్రి పేర్కొన్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఏదైతే కోకో పంట అని ధర పడిపోతే, కేజీ కి రూ.50 రాష్ట్ర ప్రభుత్వమే ఇచ్చి కోకో రైతులకు రూ.15 నుండి 20 కోట్ల దాకా ఖర్చు చేశామన్నారు. అదే విధంగా ప్రకాశం జిల్లాలో పొగాకు రైతుల కోసం రూ. 12 వేల గిట్టుబాటు ధర కల్పించి, రూ.300 కోట్లు ఖర్చు చేశామన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు 12 రూపాయల ధరను నిర్ణయించి, అందులో 4 రూపాయలు ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన 8 రూపాయలు పరిశ్రమల వారు చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, చెప్పినట్లుగానే ప్రభుత్వం 4 రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో చేసిందన్నారు. ఉల్లి రైతుల విషయానికి వస్తే, కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యం అని ప్రకటించినప్పుడు హెక్టారుకు 17,500 రూపాయలు ప్రభుత్వం ఇస్తారని, కానీ మన ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి దానికి 7,500 రూపాయలు కలిపి మొత్తం 25,000 రూపాయలు హెక్టారుకు ఉల్లి రైతులకు అందించారన్నారు. కానీ ఈ ఏడాది కర్నూలు జిల్లాలో అనుకోని ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులు పెట్టుబడి పెట్టి చాలా నష్టపోయారన్నారు. కిలో ఉల్లిపాయలను 12 రూపాయల చొప్పున కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాం అన్నారు. అప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి, పంట పాడైపోతుందన్న ఆందోళనతో, రైతులు అపరిపక్వంగా ఉన్న ఉల్లిని కూడా మార్కెట్‌కు తీసుకురావడం ప్రారంభించారని, ఇది కేవలం రబీ సీజన్‌తో ముగిసే సమస్య కాదని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైతే పరిస్థితి మరింత కష్టతరంగా మారుతుందని, సరైన ప్రణాళిక లేకపోతే రైతులు భారీగా నష్టపోతారని సమస్యను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే స్పందిస్తూ, ‘మనకు రైతులే ప్రాధాన్యత‘ అని చెప్పారు. ఇప్పటివరకు హెక్టారుకు 25,000 రూపాయల పరిహారం ఇచ్చేవాళ్లం, కానీ ఇప్పుడు ఒక చరిత్ర సృష్టించబోతున్నాంమరో రూ.25,000 కలిపి, హెక్టారుకు మొత్తం 50,000 రూపాయలను ఉల్లి రైతులకు అందిస్తున్నాం అని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. చెప్పినట్లుగా ఈ రోజు 130 కోట్ల రూపాయలను నేరుగా మీ ఖాతాల్లో జమ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి ఏ కార్యక్రమం చేపట్టలేదని, తమ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ లాంటి కార్యక్రమాలు చేశామన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద రూ. 2,200 కోట్లు బడ్జెట్ కేటాయించి, 5 సంవత్సరాల్లో కేవలం 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. మన ప్రభుత్వంలో 2025-26లో ఎప్పుడైనా ధరలు తగ్గిపోతే ప్రభుత్వం కొనుగోలు చేయాలని బడ్జెట్‌లో 300 కోట్ల రూపాయలు పెట్టామని, కానీ 300 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పొగాకు కొన్నామని, మామిడికి రూ. 270 కోట్లు ఇచ్చామని, ఈ రోజు ఉల్లి పంట నష్టానికి రూ.130 కోట్లు ఇచ్చామన్నారు. ఎక్కడ ఏ పంటకు నష్టం వచ్చినా, రైతులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్లలో 1400 కోట్లు ఖర్చు పెడితే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 18 మాసాల్లో 1170 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద ఖర్చు పెట్టి, నేరుగా రైతుల అకౌంట్లలో వేశామన్నారు.. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతలుగా 14000 ఇచ్చాం, ఫిబ్రవరిలో 6000 ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం 20000 రూపాయలు ఇస్తున్నామన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

ఈ ఎదురుకాల్పుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగ్డు, మరో కీలక నేత హితేశ్‌తో పాటు మొత్తం 12 మంది మావోయిస్టులు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలంలో నుంచి ఏకే 47, ఇన్సాస్ రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, గోలీలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతుల్లో మంగ్డు మినహా మిగిలిన వారి వివరాలను అధికారులు ధృవీకరిస్తున్నారు. మరోవైపు బీజాపూర్ జిల్లాలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారని అధికారులు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ తాజా ఘటనతో మావోయిస్టు కార్యకలాపాలపై భద్రతా బలగాలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.

# జంగమలు ఐక్యత చాటుకోవాలి

అధ్యక్షులు ఆర్ మల్లేశ్వరయ్య, నాయకులతో కలిసి జేపీ మల్లికార్జునయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జేపీ మల్లికార్జునయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని జంగమలు అందరూ ఏకతాటిపైకి రావాల్సినటువంటి అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని వీరశైవ క్షేత్రాలలో వీరశైవ జంగములకు ట్రస్టు బోర్డులో అవకాశం కల్పించకపోవడం చాలా విచారకరమని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మన జంగమయ్యల అభివృద్ధికి రాజకీయంగా తోడ్పడు అందించాలని, ఆర్డినెన్స్ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యధ్యక్షులు మాట్లాడుతూ జగమ కుల సర్టిఫికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జంగమ కుల సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందుతున్న వారిని ఈ దఫా కచ్చితంగా నిలువరిస్తామని, దొంగ ఉద్యోగాలు పొందిన వారి ఉద్యోగాలకు అడ్డుపడతామన్నారు. అలాగే ఈ సంవత్సరం ఇచ్చినటువంటి అర్చక నోటిఫికేషన్ లో చాలా తప్పులు జరిగాయని, సరి దిద్ది సరైన నోటిఫికేషన్ ఇయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కేవీ నాగేశ్వరావు మాట్లాడుతూ శ్రీశైల పీఠంలో ఆగమ విరుద్ధంగా జరుగుతున్న పూజలను అలాగే ఆగమ సలహాదారుల వారి సూచనలను జగద్గురువుల అనుమతిని స్వీకరించకపోవడం వారికి సరైన గౌరవం లభించకపోవడం విచారకరమన్నారు. శ్రీశైలంలోన ఈవో, చైర్మన్ దృష్టికి మన సమస్యలన్నీ తెలిపి శ్రీశైల క్షేత్ర ధర్మ పరిరక్షణ వీరశైవ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. చేన్నబశయ్య మాట్లాడుతూ జంగమ కులస్తులందరూ సామాజికంగా గౌరవ మర్యాదలు ఉన్నప్పటికీ ఆర్థికంగా రాజకీయంగా అత్యంత వెనుకబాడుతనంలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం అభివృద్ధికి రాష్ట్ర సంఘం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. సంఘం సెక్రటరీ శ్రీ మహర్షి విజయ్ కుమార్ స్వామి మాట్లాడుతూ వీలైనంత త్వరలో అన్ని జిల్లాల్లో కుల సంఘాలను పటిష్ట పరిచాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. సంఘం ప్రెసిడెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వీరశైవ జంగమ సంప్రదాయాలకు పునరుందించే దిశగా అడుగులు వేయాలని రంభపురి పీఠాధిపతిని ఆహ్వానించి ధర్మ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. టౌన్ కమిటీ కార్యదర్శి చంద్రశేఖర్ అయ్య మాట్లాడుతూ సరైన నాయకత్వం, ఇప్పుడు మనం ముందంజలో ఉన్నామని, ఈ నాయకత్వంలో మనం ఎన్నో అంశాలను సాధించుకోవడానికి అవకాశం ఉండదననారు. కార్యక్రమానికి ఆదోని నంద్యాల అనంతపూర్ ప్రాంతాల నుండి విచ్చేసినటువంటి నాయకులు కార్యకర్తలు రాష్ట్ర సంఘానికి మద్దతు తెలియజేస్తూ శ్రీశైలం ఈవో, చైర్మన్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి బయలుదేరారు. అనంతపురం నుండి బసవరాజు స్వామి, ఆదోని నుండి కమిటీ సభ్యులు, అలాగే నంద్యాల జిల్లాలో కార్యకర్తలు వందలాదిగా బయలుదేరారు.

# అమరజీవి కుశాల్ కుమార్

అక్కడికక్కడే మృతి చెందగా కుశాల్ కుమార్ (16) తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారింది. దీంతో సమీప కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కుశాల్ కుమార్ బ్రెయిన్ డెడ్ కావడంతో తండ్రి ఈశ్వరయ్య (హెడ్ కానిస్టేబుల్, సీఐడీ) దంపతులు నిశ్చేష్టులయ్యారు. కళ్లఎదుట కుమారుడు మృతి చెందడంతో వారు రోధించిన తీరు ప్రతిఒక్కరినీ కంటతడిపెట్టారు. అయితే డాక్టర్ల సూచన మేరకు పుట్టెడి బాధలోనూ తండ్రి ఈశ్వరయ్య తనకుమారుడు కుశాల్ కుమార్ (16) అవయవాలు దానం చేసేందుకు అంగీకరించారు. కుశాల్ కుమార్ గుండె, కిడ్నీ, లంగ్స్, కళ్లు తదితర ఎనిమిది అవయాలను దానం చేశారు. ఈ అవయావాలను అవసరమైన ఇతర ప్రాంతాలకు వైద్యులు తరలించారు. శోకసంద్రంలోనూ తన కుమారుడి అవయవాలను దానం చేసిన మృతుడి తల్లిదండ్రులను వైద్యులు అభినందించారు. కుశాల్ కుమార్ ఎనిమిది మందికి తన అవయవాలను త్యాగం చేసి అమరజీవి అయ్యారని వైద్యులు కొనియాడారు.

# యువతను మింగేస్తున్న నిరుద్యోగ వలయం

ఉద్యోగం ఉన్నా జీవన భద్రత లేని పరిస్థితి, ఉద్యోగం లేకపోతే సమాజంలో గౌరవం తగ్గుతుందన్న భావన యువతను కలచివేస్తోంది. నైపుణ్యాభివృద్ధి పేరుతో చేపడుతున్న కార్యక్రమాలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటు, స్థానికంగా ఉద్యోగాల సృష్టి వంటి అంశాలపై సమగ్ర దృష్టి కనిపించడం లేదని యువత భావిస్తోంది. యువత శక్తిని సద్వినియోగం చేయలేకపోతే అది వ్యక్తిగత సమస్యగా మాత్రమే కాకుండా దేశ అభివృద్ధికి అడ్డంకిగా మారుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. చదువుకున్న యువత నిరుద్యోగంగా ఉంటే సమాజంలో అసంతృప్తి, ఆగ్రహం పెరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి లేని యువత నిరాశలోకి వెళ్లడం, దారితప్పే అవకాశాలు పెరగడం, మానసిక సమస్యలు ఉత్పన్నమవడం వంటి ప్రమాదాలు ఎదురవుతాయన్న ఆందోళనలు ఉన్నాయి. ఇది కేవలం యువత సమస్య మాత్రమే కాదుడ దేశ భవిష్యత్తుతో ముడిపడిన అంశంగా మారుతోంది. ఇప్పటికైనా పాలకులు యువత సమస్యను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ బలపడుతోంది. నోటిఫికేషన్లను సమయానికి విడుదల చేయడం, నియామకాలను పారదర్శకంగా పూర్తి చేయడం, పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడం వంటి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. చదువు చేసిన యువత అడుగుతున్న ప్రశ్న ఒక్కటేడ మా చదువుకు విలువ ఎప్పుడు దక్కుతుంది?

ఆదివారం
04 - 01 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## మిర్చి కోల్డ్ స్టోరేజ్ ని అందుబాటులోకి తేవాలి

– మంత్రి అచ్చెన్నాయుడిని కోరిన ఎంపీ బస్తిపాటి నాగరాజు




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మార్కెట్ యార్డులో నిరూపయోగంగా ఉన్న మిర్చి కోల్డ్ స్టోరేజ్ కి ఆధునిక సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. జిల్లా పర్యటనలో భాగంగా పుల్లూరు టోల్ ప్లాజా వద్ద కు చేరుకున్న మంత్రికి స్వాగతం పలికిన ఎంపీ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఆర్.డి.ఎఫ్ నిధులతో నాలుగు సంవత్సరాల క్రితం మిర్చి కోల్డ్ స్టోరేజ్ నిర్మించడం జరిగిందని చెప్పారు. అయితే నేటికీ ఉపయోగంలో లేదని మంత్రి దృష్టికి ఆయన తీసుకొచ్చారు. మిర్చి కోల్డ్ స్టోరేజ్ కి ఆధునిక సౌకర్యల కల్పించడంతో పాటు, రోడ్డు కనెక్టివిటిని కల్పించి అందుబాటులోకి తీసుకొస్తే మిరప రైతులకు ప్రయోజనకరంగా ఉండటటం తో పాటు మార్కెట్ యార్డ్ కు ఆదాయం వస్తుందని ఎంపీ వివరించారు.

## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ఈ నెల జనవరి 5 వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని సూచించారు. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



మనగళం, కర్నూలు సిటీ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి కర్నూల్ నగరంలోని కార్మిక కర్షక భవనం ప్రజా సంఘాల కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. సభకు కేవీపీఎస్ కర్నూల్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు జే దివాకర్, సీఐటీయూ జిల్లా నాయకులు యం.రాజశేఖర్, టి.రాముడు, ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి. గురుశేఖర్, సీఐటీయూ నాయకురాలు అరుణ మాట్లాడారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నమ్‌గాంవ్‌లో సావిత్రిబాయి జన్మించిందన్నారు. తొమ్మిదేళ్ల వయస్సున జ్యోతిరావుపూలేను వివాహమాడారని, నిరక్షరాస్యురాలిగా ఉన్న సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు అని చెప్పారు. విద్యాజ్ఞానం నేర్పి సామాజికో పాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. 1847 నాటికి భర్తతో కలిసి శూద్రకులాల బాలికలకోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారని గుర్తు చేశారు. . ఈ పాఠశాల నడపటం , అప్పటి పెత్తందారీ వర్గాలకు నచ్చలేదని, దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1852లోనే మహిళాసేవ మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారని, వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారని వివరించారు. సమసమాజం కోసం పోరాడిన నాయకురాలని, ఆమె సేవలను ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ న్యూ సిటీ కార్యదర్శి ఆర్ నరసింహులు, ట్రెజరర్ సిహెచ్ సాయి బాబా, నాయకులు సుధాకరప్ప, చిన్న వ్యాపారస్తుల సంఘం నగర కార్యదర్శి మహమ్మద్ రఫీ, కేవీపీఎస్ నగర అధ్యక్షుడు జి .ఏసు, నగర నాయకులు రామాంజనేయులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



మనగళం, కర్నూలు సిటీ : సమాన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన తొలి తరం ఉద్యమకారిణి, ప్రముఖ రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని వైసీపీ నేత ఎస్వీ మోహన్ రెడ్డి, స్టేట్ మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు బాటలు వేసిన విప్లవ మూర్తి అని కొనియాడారు. మహిళల ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఆమె చూపిన మార్గం నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ నగర అధ్యక్షుడు బబ్లూ, కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, భారతి, భవానీభాయ్, కమల, సీను, సాయి, బాషా, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆప్టా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ







మనగళం, కర్నూలు సిటీ : ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి తన ఛాంబర్ లో ఆప్టా నాయుకులతో కలిసి డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అదేవిధంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి నాయకులు ఆప్టా డైరీ ని అందజేసి ఆమె చేతులమీదుగా క్యాలెండరు ను ఆవిష్కరింప చేశారు. ఆప్టా నాయకులు కర్నూలు జిల్లా విద్యాధికారి సుధాకర్ ను కలసి ఆప్టా డైరీ, క్యాలెండర్ ను అందచేశారు. ఈ సందర్భంగా గత నెలలో కల్లూరు మండలం పెద్దపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా పదవి విరమణ చేసిన ఆప్టా రాష్ట్ర నాయకులు పి రాజసాగర్ కు శాలువ కప్పి సన్మానించారు. అదేవిధంగా ఆప్టా బృందము కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష అధికారి లోకరాజు ను కలసి ఆప్టా డైరీ, క్యాలెండర్ అందజేశారు. కార్యక్రమంలో ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు, ఆప్టా సీనియర్ నాయకుడు రాజా సాగర్, జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మునగాల మధుసుధన్ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, కర్నూలు జిల్లా కార్యదర్శి శివశంకర్,మహబూబ్ బాషా, కర్నూలు మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, తేజేశ్వరుడు, అమర్ ,చిన్నబాబు, రమేష్, నాగరాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కిషన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీగా... గుమ్మనూరు శ్రీధర్.

( ఆలూరు మనగళం ): బిజెపి కిషన్ మోర్చా కర్నూల్ జనరల్ సెక్రెటరీగా గుమ్మనూరు శ్రీధర్, కర్నూలు రమణ నియమితులయ్యారు. శనివారం విజయవాడలో కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు బసవరాజు చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. కర్నూలు జిల్లాలో బిజెపి బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని గుమ్మనూరు శ్రీధర్, కర్నూలు రమణ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కురువ బసవరాజు, మరియు బిజెపి రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నగరూరును కలిసిన బార్ అసోసియేషన్ నాయకులు

మనగళం,కర్నూలు సిటీ : ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ (ఏపీఈడబ్ల్యూఐడీసీ) నగరూరు రాఘవేంద్ర ను బార్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగరూరుకు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య, ఎస్ రాజేష్ బాబు, సురేష్ మహరాజ్, న్యాయవాదులు తదితరులు బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంఎస్పీ జాతీయ అధ్యక్షుడుగా దరూరు నరేష్ మాదిగ

మనగళం, కర్నూలు సిటీ : మాదిగ సంక్షేమ పరిషత్-ఆంధ్రప్రదేశ్ (ఎంఎస్ పీ )(ఆర్జీడీ చీః:273/2024) జాతీయ, రాష్ట్ర స్థాయి నూతన కమిటీల నియామకంలో భాగంగా కర్నూల్ జిల్లాకు చెందిన క్రమశిక్షణ గల సీనియర్ నాయకుడు దరూరు నరేష్ మాదిగ జాతీయ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా దరూరు నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్.ఎస్.పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ముకాకుండా సంఘ విధి విధానాలకు అనుగుణంగా ముందుకు సాగుతానన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు పలు రాష్ట్రాలు తిరిగి మరింత కష్టపడి సంఘం భాలోపేతం చేసి మాదిగల సమస్యలపైన, మాదిగల సమగ్రభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన దరూరు నరేష్ మాదిగను సంఘ గౌరవ సలహాదారులు తెన్నేటి ఏసుబాబు మాదిగ, జాతీయ మహిళా అధ్యక్షురాలు నూతంకి కృష్ణ రేఖ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి ముస్కుడి రాము మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లవరపు నాగేంద్ర మాదిగ, తెలుగు రాష్ట్రాల కళాకారుల అధ్యక్షులు పరగొండి జోజి మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్డాకుల సురేష్ మాదిగ, తెలంగాణ ఇంచార్జి ఎలాడి వెంకట్ ప్రభు మాదిగ తదితరులు అభినందనలు తెలిపారు.




## ఆదోని జిల్లా సాధించే వరకు పోరాటం ఆగదు.




( ఆలూరు మనగళం ):ఆదోని ను జిల్లాల ప్రకటించే వరకు పోరాటం ఆగేది లేదని ఆలూరు జేఏసీ నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్ ఎల్లప్ప చంద్రకాంత్ రెడ్డి తేల్చి చెప్పారు. స్థానిక పాత బస్టాండ్ లో ఆదో జిల్లా కోసం నిర్వహిస్తున్న రిలే దీక్షలు మంగళవారం 23వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో మండలం సిపిఐ నాయకులు మారెప్ప, రంగన్న, సలాం సాబ్, జహీర్, ఎంకన్న, మల్లికార్జున,భూలక్ష్మి, కౌసర్, నరసమ్మ, షేకున్ బీ,యూసుఫ్, కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 5 నియోజకవర్గల ప్రజల ఆకాంక్షను పరిగణలోకి తీసుకుని ఆదోని ను జిల్లాగా ప్రకటించాలన్నారు. దీక్షలకు కాంగ్రెస్ నాయకులు పూల రామాంజనేయులు, సిపిఐ నాయకులు రామాంజినేయులు సంగీబావం తెలిపారు.

## ఎమ్మెల్యే విరుపాక్షిను పరామర్శించిన నాయకులు



( ఆలూరు మనగళం ):ఆలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు దేవనకొండ జడ్పీటీసీ కిట్టు మరియు ఆలూరు మండల నాయకులు హత్తిబెళగల్ గుడుదప్ప హైదరాబాద్ లో మోకాలు ఆపరేషన్ చేయించుకోని విశ్రాంతి తీసుకొంటున్న ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి ను పలువురు నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే విరుపాక్షికు ఆయురారోగ్యాలు నిండుగా భగవంతుడు ప్రసాదించాలని, అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## యామిని నృత్య అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన





మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (02.01.2026) యామిని నృత్య అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో గణేశ పంచరత్నం, ఆనందన నర్తన, నటేశకౌత్వం, శివతాండవం, జతిశ్వరం, శంభో..శివశంభో, నమశ్శివాయతే తదితర గీతాలకు ఆరాధ్య, దేదీప్య, వైభవి, ప్రవల్లిక, అలేఖ్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## టిడిపి ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు


**చిప్పగిరి మండల కన్వీనర్ కొండ పురుషోత్తం.**



( ఆలూరు మనగళం ):ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం, కుందనగుర్తి గ్రామంలో ఆలూరు టిడిపి ఇంచార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. కుందనగుర్తి సర్పంచ్ కొండ పురుషోత్తం మాట్లాడుతూ, ఆలూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. టిడిపి ఇంచార్జి వైకుంఠం జ్యోతి మరియు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు కుందనగుర్తి గ్రామపంచాయతీలో 32 లక్షల రూపాయలతో గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండా పురుషోత్తం, మరియు టీడీపీ నాయకులు గ్రామ అధ్యక్షులు హేమాంజనేయులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## రైతులకు పరిహారాన్ని నేరుగా ఖాతాల్లోకి జమ చేసిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు






మన గళం కోడుమూరు: ధరల పతనము, వాతావరణ ప్రభావాల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారంగా కర్నూలు కడప జిల్లాలోని 37,752 మంది ఉల్లి రైతులకు 128.33 కోట్ల రూపాయలను వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు విడుదల చేశారు. కోడుమూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన "అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతులకు ఊరట" కార్యక్రమంలో ఉల్లి పంట సాగు చేసి నష్టపోయిన కర్నూలు, కడప జిల్లాల రైతులకు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడు , పరిశ్రమలు & వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రివర్యులు టీ.జి భరత్ చేతుల మీదుగ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం ఎకరాకు 20,000 వేలు చొప్పున పంట నష్టపరిహారం బటన్ నొక్కి రైతులకు పులిహారాన్ని నేరుగా రైతుల ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చం నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 26 పెట్టుబడుల సాధనలో ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉందని 25.3 శాతంతో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నదని అన్నారు. రెండవ స్థానంలో 13.1 శాతంతో ఒడిశా రెండో స్థానంలో ఉన్నదని దీనికి కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకేష్ కృషి నిదర్శనమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులకు కొడవలి కాదు కదా కొడవలి పిడి కూడా ఇవ్వలేదని దిగబడ్డారు. ఈ రోజుల్లో వ్యవసాయం చాలా పెట్టుబడితో కూడుకున్నదని ఊరిలో ఈ సాయ కూలీలు దొరకడం లేదని ఉపాధి హామీ పని ఉందని ఎవరూ పనికి రావడం లేదని దీనికి ప్రత్యేకంగా వ్యవసాయానికి యాంత్రికరణ అనుసంధానం చేయాలని అవసరమైన అన్ని పనిముట్లు మార్కెట్లోకి వచ్చాయని అన్నారు. కానీ గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో యాంత్రికరణకు ఒక పైసా నిధులు విడుదల చేయలేదని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ కు గత ప్రభుత్వం ప్రోత్సహించలేదని టిడిపి పార్టీని విమర్శిస్తే గుయ్యమనేలా సమాధానమివ్వాలని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా చిన్నభిన్నం చేసిందని వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు ఏ శాఖ చూసినా జగన్ అప్పలమయం చేశాడని దుమ్మెత్తు పోశారు. చంద్రబాబు నాయుడు మన రాష్ట్రం చేసుకున్న అదృష్టమని అన్నారు. సూపర్ సెక్స్ గురించి గాలి మాటలు మాట్లాడుతున్నారని ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీ ఇచ్చి అన్నిటిని కూడా నెరవేర్చిందని అన్నారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఒకటో తారీకు ఉదయాన్నే ప్రతి ఒక్కరికి అందుతుందని ఒక పెన్షన్ కొరకు ప్రభుత్వం 50 వేల కోట్లను నేరుగా ఇచ్చిందని అన్నారు. 4000 రూపాయల పెన్షన్ ఒక్క మన రాష్ట్రంలోనే ఇస్తున్నారని మిగతా రాష్ట్రాలలో 500, 600, 1100 ఇస్తున్నారని అన్నారు. ఇరిగేషన్ కు 18 నెలలో 12 వేల కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. సుజల స్రవంతి పథకం కింద 12 లక్షల కోట్లు మన ప్రభుత్వాన్ని కేటాయిస్తే వైసిపి ప్రభుత్వం ఒక పైసా కూడా వాడుకోలేదని అన్నారు. 2026 తో ఈ పథకం ముగుస్తుందని తెలిసి ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు నరేంద్ర మోడీ దగ్గరికి వెళ్లి దానిని మరో రెండు సంవత్సరాలు పొడిగించాలని కోరారు దానికి స్పందించిన నరేంద్ర మోడీ 2028 అవసరానికి పొడిగించారని దీని కారణంగా 2028 నాటికి రాష్ట్రంలో స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఇంటికి ప్రభుత్వము అందిస్తుందని అందిస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 12సార్లు ఉపాధ్యాయ పోస్టులు వదిలారని అందులో 9సార్లు ఎన్టీఆర్, చంద్రబాబు ప్రభుత్వమే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని అయితే వైసిపి ప్రభుత్వం పరిశ్రమలను రానివ్వకుండా పారిశ్రామికవేత్త లకు గన్నులు చూపించి బెదిరించిందని, రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేశారని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు గత ఐదు సంవత్సరాలలో జరిగిన అన్యాయాన్ని ఎవరు మర్చిపోలేదని ఈసారి వైసీపీని 100 అడుగుల గొయ్యి తీసి దానిలో పాతిపెట్టి మరలా లేవకుండా చేస్తామని అన్నారు. ప్రజల విశ్వాసంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ 40 సంవత్సరాల తర్వాత టిడిపి కోడుమూరులో గెలిచిందని ఉన్నారు ఏసీ గోడౌన్లను నిర్మించాలని మంత్రివర్యులను కోరారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్ విధ్వంసం చేశారని ఎస్సీ ఎస్టీ నిధులను సర్వం దోచేశాడని అన్నారు. రైతులను ఆదుకునే ఉద్దేశంతో 54 వేల వేల ఎకరాల 99 కోట్లు నిధులు నిధులు విడుదల చేశామని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కురుబ కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్పలి రావడం అలాగే వ్యవసాయ పరికరాలను సందర్శించి ఉపయోగాలు తెలుసుకున్నరు మరియు సేంద్రియ ఎరువు న్యానో మందులు ఆర్గానిక్ మందుల గురించి ప్రజలకు తెలియజేశారు మరియు కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు బస్తిపాటి నాగరాజ్ మాట్లాడుతూ హేదావతి ప్రాజెక్టును సందర్శించి నిర్మాణానికి సహకరిస్తే రాయలసీమ పశ్చిమ ప్రాంతమైన కర్నూలు జిల్లాకు ప్రాణం పోసినట్ల అవుతుంది పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీమతి గుడిశె క్రిష్ణమ్మ , కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి, కేడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ శ్రీ రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.





మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## అక్షరాలకు స్పర్శ... సమానత్వానికి నడక

ప్రపంచ బ్రెయిల్ దినోత్సవం ఒక సాధారణ గుర్తింపు దినం కాదు. ఇది దృష్టిలోపం ఉన్న కోట్లాది మంది జీవితాల వెనుక ఉన్న మౌన పోరాటాన్ని గుర్తు చేసే రోజు. మనకు సహజంగా కనిపించే అక్షరాలు, బోర్డులు, పుస్తకాలు, మొబైల్ స్క్రీన్లుడ ఇవన్నీ వారికి అందుబాటులో ఉండవు. అయినా, స్పర్శ ద్వారా చదవడం, నేర్చుకోవడం, ఆలోచించడం నేర్పిన బ్రెయిల్ లిపి వారి జీవితాల్లో ఒక విప్లవాన్ని తీసుకొచ్చింది.బ్రెయిల్ లిపి ఆవిష్కరణ దృష్టిలోపం ఉన్నవారి జీవితాలను పూర్తిగా మార్చేసింది. ఈ లిపి వారికి చదువు మాత్రమే కాదు, స్వతంత్రతను కూడా అందించింది. ఇతరులపై ఆధారపడకుండా సమాచారాన్ని తెలుసుకునే శక్తిని ఇచ్చింది. అందుకే బ్రెయిల్ లిపి ఒక విద్యా సాధనం మాత్రమే కాదు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది.ఈ లిపిని ఆవిష్కరించిన లూయీ బ్రెయిల్ జీవితం మనకు ఒక గొప్ప పాఠం చెబుతుంది. చిన్న వయసులోనే దృష్టి కోల్పోయిన ఆయన, ఆ లోటును తన బలంగా మార్చుకున్నారు. అంధత్వాన్ని పరిమితిగా కాకుండా, సవాలుగా స్వీకరించి ప్రపంచానికి కొత్త దారి చూపించారు. ఆయన ఆలోచనల ఫలితమే ఈ రోజు కోట్లాది మందికి చదువు, జీవనోపాధి, గౌరవం.అయితే, బ్రెయిల్ లిపి ఉన్నప్పటికీ దృష్టిలోపం ఉన్నవారి సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయా అన్న ప్రశ్న ఇప్పటికీ నిలిచే ఉంది. విద్యా వ్యవస్థలో బ్రెయిల్ పుస్తకాలు సరిపడా లభిస్తున్నాయా? పోటీ పరీక్షలు, ఉన్నత విద్యా అవకాశాలు సమానంగా అందుతున్నాయా? ఈ ప్రశ్నలకు చాలా చోట్ల సమాధానం నిరాశాజనకంగానే ఉంది.డిజిటల్ యుగంలోకి ప్రపంచం అడుగుపెడుతున్న వేళ, దృష్టిలోపం ఉన్నవారు మరింత వెనుకబడే ప్రమాదం ఉంది. అనేక వెబ్‌సైట్లు, యాప్‌లు, ఆన్‌లైన్ సేవలు వారికి అనుకూలంగా రూపకల్పన చేయబడటం లేదు. సమాచారం వేగంగా మారుతున్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉండాల్సిన హక్కు మాత్రం ఇంకా సంపూర్ణంగా అమలుకావడం లేదు.విద్య మాత్రమే కాదు, ఉద్యోగ రంగంలోనూ దృష్టిలోపం ఉన్నవారు ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటున్నారు. అర్హత ఉన్నా అవకాశాలు దక్కడం లేదు. సమానత్వం గురించి మాట్లాడే సమాజం, ఆచరణలో మాత్రం వివక్షను కొనసాగిస్తోంది. ఇది ఒక వ్యవస్థాపరమైన లోపమా, లేక మన ఆలోచనల లోపమా అన్నది ఆత్మపరిశీలన చేయాల్సిన అంశం.ప్రభుత్వాలు చట్టాలు తీసుకువస్తున్నప్పటికీ, అవి కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. బ్రెయిల్ లిపిని ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, రవాణా వ్యవస్థల్లో తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇది దృష్టిలోపం ఉన్నవారికి ప్రత్యేక రాయితీ కాదు, వారి మౌలిక హక్కు.సమాజం కూడా తన పాత్రను గుర్తించాలి. దృష్టిలోపం ఉన్నవారిని దయతో చూడడం కాదు, సమానంగా చూడడం నేర్చుకోవాలి. వారు చేయగలిగేది ఏమిటో చూడాలి, చేయలేనిదానిపై కాదు. బ్రెయిల్ లిపి ద్వారా వారు సాధించిన విజయాలు మన ఆలోచనల పరిమితిని ప్రశ్నిస్తున్నాయి.ప్రపంచ బ్రెయిల్ దినోత్సవం మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది. సమానత్వం మాటల్లో కాదు, చర్యల్లో కనిపించాలి. విద్య, సమాచారం, ఉద్యోగాలు అన్నింటిలోనూ అందరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.చివరికి, బ్రెయిల్ లిపి మనకు నేర్పే గొప్ప పాఠం ఇదే. చూపు లేకపోయినా జీవితం ఆగిపోదు. అవకాశాలు, గౌరవం, సమానత్వం అందించినప్పుడే సమాజం నిజంగా ముందుకు సాగుతుంది. ప్రపంచ బ్రెయిల్ దినోత్సవం ఆ ఆలోచనను మనందరిలో బలంగా నాటాలి.

ప్రపంచ బ్రెయిల్ దినోత్సవం ఒక సాధారణ గుర్తింపు దినం కాదు. ఇది దృష్టిలోపం ఉన్న కోట్లాది మంది జీవితాల వెనుక ఉన్న మౌన పోరాటాన్ని గుర్తు చేసే రోజు. మనకు సహజంగా కనిపించే అక్షరాలు, బోర్డులు, పుస్తకాలు, మొబైల్ స్క్రీన్లుడ ఇవన్నీ వారికి అందుబాటులో ఉండవు. అయినా, స్పర్శ ద్వారా చదవడం, నేర్చుకోవడం, ఆలోచించడం నేర్పిన బ్రెయిల్ లిపి వారి జీవితాల్లో ఒక విప్లవాన్ని తీసుకొచ్చింది.బ్రెయిల్ లిపి ఆవిష్కరణ దృష్టిలోపం ఉన్నవారి జీవితాలను పూర్తిగా మార్చేసింది. ఈ లిపి వారికి చదువు మాత్రమే కాదు, స్వతంత్రతను కూడా అందించింది. ఇతరులపై ఆధారపడకుండా సమాచారాన్ని తెలుసుకునే శక్తిని ఇచ్చింది. అందుకే బ్రెయిల్ లిపి ఒక విద్యా సాధనం మాత్రమే కాదు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది.ఈ లిపిని ఆవిష్కరించిన లూయీ బ్రెయిల్ జీవితం మనకు ఒక గొప్ప పాఠం చెబుతుంది. చిన్న వయసులోనే దృష్టి కోల్పోయిన ఆయన, ఆ లోటును తన బలంగా మార్చుకున్నారు. అంధత్వాన్ని పరిమితిగా కాకుండా, సవాలుగా స్వీకరించి ప్రపంచానికి కొత్త దారి చూపించారు. ఆయన ఆలోచనల ఫలితమే ఈ రోజు కోట్లాది మందికి చదువు, జీవనోపాధి, గౌరవం.అయితే, బ్రెయిల్ లిపి ఉన్నప్పటికీ దృష్టిలోపం ఉన్నవారి సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయా అన్న ప్రశ్న ఇప్పటికీ నిలిచే ఉంది. విద్యా వ్యవస్థలో బ్రెయిల్ పుస్తకాలు సరిపడా లభిస్తున్నాయా? పోటీ పరీక్షలు, ఉన్నత విద్యా అవకాశాలు సమానంగా అందుతున్నాయా? ఈ ప్రశ్నలకు చాలా చోట్ల సమాధానం నిరాశాజనకంగానే ఉంది.డిజిటల్ యుగంలోకి ప్రపంచం అడుగుపెడుతున్న వేళ, దృష్టిలోపం ఉన్నవారు మరింత వెనుకబడే ప్రమాదం ఉంది. అనేక వెబ్‌సైట్లు, యాప్‌లు, ఆన్‌లైన్ సేవలు వారికి అనుకూలంగా రూపకల్పన చేయబడటం లేదు. సమాచారం వేగంగా మారుతున్నప్పటికీ, అందరికీ అందుబాటులో ఉండాల్సిన హక్కు మాత్రం ఇంకా సంపూర్ణంగా అమలుకావడం లేదు.విద్య మాత్రమే కాదు, ఉద్యోగ రంగంలోనూ దృష్టిలోపం ఉన్నవారు ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటున్నారు. అర్హత ఉన్నా అవకాశాలు దక్కడం లేదు. సమానత్వం గురించి మాట్లాడే సమాజం, ఆచరణలో మాత్రం వివక్షను కొనసాగిస్తోంది. ఇది ఒక వ్యవస్థాపరమైన లోపమా, లేక మన ఆలోచనల లోపమా అన్నది ఆత్మపరిశీలన చేయాల్సిన అంశం.ప్రభుత్వాలు చట్టాలు తీసుకువస్తున్నప్పటికీ, అవి కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. బ్రెయిల్ లిపిని ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, రవాణా వ్యవస్థల్లో తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఇది దృష్టిలోపం ఉన్నవారికి ప్రత్యేక రాయితీ కాదు, వారి మౌలిక హక్కు.సమాజం కూడా తన పాత్రను గుర్తించాలి. దృష్టిలోపం ఉన్నవారిని దయతో చూడడం కాదు, సమానంగా చూడడం నేర్చుకోవాలి. వారు చేయగలిగేది ఏమిటో చూడాలి, చేయలేనిదానిపై కాదు. బ్రెయిల్ లిపి ద్వారా వారు సాధించిన విజయాలు మన ఆలోచనల పరిమితిని ప్రశ్నిస్తున్నాయి.ప్రపంచ బ్రెయిల్ దినోత్సవం మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది. సమానత్వం మాటల్లో కాదు, చర్యల్లో కనిపించాలి. విద్య, సమాచారం, ఉద్యోగాలు అన్నింటిలోనూ అందరికీ సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.చివరికి, బ్రెయిల్ లిపి మనకు నేర్పే గొప్ప పాఠం ఇదే. చూపు లేకపోయినా జీవితం ఆగిపోదు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల





మన గళం ప్యాపిలి. పట్టణంలో చీజజఖీ ఆధ్వర్యంలో ఏ.పీ. మార్క్‌ఫెడ్ నిర్వహించిన కందుల కొనుగోలు సేకరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. రైతులు పండించిన కందులకు ప్రభుత్వం క్వింటాలుకు రూ. 8,000 మద్దతు ధరను ప్రకటించిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ఉద్దేశంగా ఇటువంటి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ఉత్పత్తులను విక్రయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణస్వీకారం

– ప్రమాణస్వీకారం లో పాల్గొన్న దోర్నాల మండల మాజీ బీజేపీ అధ్యక్షులు సురవరం వీరారెడ్డితాడేపల్లి:

మన గళం పెద్ద దోర్నాల ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నాదెళ్ల బ్రహ్మం చౌదరి గారు ప్రమాణస్వీకారం చేసిన కార్యక్రమంలో దోర్నాల మండల మాజీ బీజేపీ అధ్యక్షులు సురవరం వీరారెడ్డి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తాడేపల్లిలోని ఎస్‌ఎస్‌ఎన్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాదెళ్ల బ్రహ్మం చౌదరి గారిని సురవరం వీరారెడ్డి గారు శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సురవరం వీరారెడ్డి గారు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి కష్టపడి పనిచేస్తూ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ స్థాయికి నాదెళ్ల బ్రహ్మం చౌదరి గారు ఎదగడం ఎంతో ఆనందకరమైన విషయం అని అన్నారు. ఆయన నాయకత్వంలో కమ్మ సామాజిక వర్గ అభివృద్ధికి మరిన్ని మంచి కార్యక్రమాలు అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా ప్రభుత్వం బ్రహ్మం చౌదరి గారిపై ఉంచిన విశ్వాసం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# తొలిమహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి దార్శనికురాలు .





మన గళం కోడుమూరు: భారతసామాజిక చరిత్రలో పితృస్వామిక అంధకారాన్నిచీల్చి, అణగారిన వర్గాలకు విద్యాదీపం వెలిగించిన తొలిమహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి దార్శనికురాలని జి.వి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుమూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.రామచంద్రడు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం స్థానిక సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జె.రామచంద్ర గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయు రాలిగా, స్త్రీ విద్య, సామాజిక సంస్కరణకు అంకితమైన ఉద్యమ కారిణిగా గుర్తింపు పొందారన్నారు. బాల్య వివాహానికి గురైన సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో విద్యనభ్యసించి, అనంతరం 1848వ సంవత్సరంలో జ్యోతిరావు పూలే సహకారంతో పూణేలో మొదటి మహిళా పాఠశాలను స్థాపించి కుల మతాలకు అతీతంగా స్త్రీలకు విద్య నందించారన్నారు. బాల్య వివాహాలకు, వితంతు వివక్షకు వ్యతిరేకంగా మహిళా సేవా మండలి స్థాపించి పోరాడటమే కాకుండా, సత్య శోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వివాహాలు, వితంతుపు నర్వివాహాలను ప్రోత్సహించా రన్నారు. అనాధ బాలలు, స్త్రీల కొరకు ఆశ్రమాలను నడిపి బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా వారు ఉద్యమించారని ఈ సందర్భంగా తెలియజేశారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతిల సందర్భంగా సభలు, సమావేశాలు, వేడుకలు నిర్వహిస్తున్నా ఆమె ఆశయ సాధనకై కృషి చేయడం లేదన్నారు. దేశంలో విద్య, సమానత్వం, దళిత–బహుజనుల హక్కులు, మహిళా విముక్తి వంటి హక్కుల సాధనలో పాలకులు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆరోపించారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం విద్యావేత్తలు, మహిళా సంఘాలు, అభ్యుదయవాదులు కృషి చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్ , నవీన్ పాటి, రాజేశ్వరి,గౌరమ్మ, ప్రసన్న జ్యోతి, రత్నా నాయక్, గాజుల కృష్ణమోహన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ప్రవచనాలతోనే యువతకు మార్గదర్శనం

మనగళం, కర్నూలు సిటీ : నేటి పోటీ ప్రపంచంలో తప్పుదారి పడుతున్నటువంటి యువతను సన్మార్గంలోకి తీసుకురావడానికి ఆధ్యాత్మిక ప్రవచనాలు మార్గదర్శకంగా నిలుస్తాయని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు ప్రముఖ ప్రవచనకర్త మద్దిపర్తి పద్మాకర్ గారి 403 వ శ్రీ మద్ భాగవత సప్తాహం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలకు, యువతకు చిన్న వయసు నుంచే ఆధ్యాత్మిక చింతన ఆధ్యాత్మిక అలవాట్లు నేర్పించగలిగితే వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసిన వారమవుతమన్నారు. ఎక్కువ చోట్ల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు 60 ఏళ్లు పైబడిన వారు వస్తుంటారని, అటువంటి వారి కన్నా యువత ఎక్కువగా ఇటువంటి ప్రవచనాలు వినడానికి వస్తే వారి జ్ఞానం పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పద్మాకర్ స్వామి వారు కర్నూలుకు రావడం కర్నూలు నేల అదృష్టమని, ఆయన శిష్యులు ఎంతోమంది శిధిలావస్థకు చేరుకున్న ఆలయాలను జీర్ణోదరణ చేశారన్నారు. అటువంటి కార్యక్రమం ఎవరు చేసినా తన వంతు సహకారం అందిస్తానని టీజీ తెలిపారు. పాడుబడిన ఆలయాలకు జీర్ణోదరణకు మనం 25 శాతం నిధులు పెడితే 75% నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. మన ప్రాంతంలో ఎక్కడ జీర్ణోదరణకు అవసరమైన దేవాలయాలను గుర్తిస్తే మంత్రి భరత్ ద్వారా నిధులు విడుదల చేయిస్తానని టీజీ వెంకటేష్ తెలిపారు. అంతేకాకుండా శిధిలాలయాలకు సమకూర్చవలసిన 25 శాతం నిధులు కూడా తాము సొంతంగా భరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానికంగా ఉండే ప్రజలు అటువంటి దేవాలయాలను గుర్తించి సరైన ప్రణాళిక తీసుకుని ముందుకు రావాలని ఆయన కోరారు. స్వామీజీ ప్రవచనాల కార్యక్రమానికి సంబంధించి



ఎటువంటి పబ్లిసిటీ లేకపోయినా ఇంత మంది జనం రావడం ప్రజల్లో పెరుగుతున్న ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం అన్నారు. వారం రోజులపాటు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం టీజీ వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, డాక్టర్ వేణుగోపాల్, హరికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మనగళం, నంద్యాల : నంద్యాల జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలు (టైప్3), ఏపీ మోడల్ గర్ల్స్ హాస్టళ్లలో ఖాళీగా ఉన్న నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏపీ సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, నిత్యానంద రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఏఎన్ఎం, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, డే వాచ్‌మాన్, నైట్ వాచ్‌మాన్, అటెండర్, స్వీపర్, స్కావెంజర్, వార్డెన్, పార్ట్ టైం టీచర్, చౌకిదార్ పోస్టులకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఖాళీల వివరాలు, అర్హతలు, దరఖాస్తు నమూనా, మార్గదర్శకాలు (హెచ్ టీటీపీఎప్ //సమగ్రశిక్షానంద్యాల్.బ్లాగ్ స్పాట్. కాం) వెబ్‌సైట్‌లో పొందుపరచడమైనదన్నారు. అర్హులైన అభ్యర్థులు 03.01.2026 నుండి 11.01.2026 వరకు సాయంత్రం 5.00 గంటల లోపు తమ దరఖాస్తులను జిల్లా కేంద్రం నంద్యాలలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

## ఆధునిక విద్యాభారతి వైతాళికురాలు




నందవరం జనవరి 3 మనగలం న్యూస్ నందవరం మండల పరిధిలోనే స్థానిక మాచాపురం గ్రామంలో మహిళా విద్యకు పునాది వేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రి బాయి ఫూలే అని మాజీ మంత్రి, అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.సావిత్రి భాయ్ పూలె చిత్ర పటానికి పూలమాల వేసిజాతీయ మహిళాఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మన దేశ మొదటి మహిళా ఉపాధ్యాయరాలు శ్రీమతి సావిత్రి భాయ్ పూలె చిత్ర పటానికి పూలమాల వేసి ప్రసంగిస్తున్నసావిత్రిబాయి ఫూలే 1831 జనవరి 3 1897 మార్చి 10 భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ ఫూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు ఫూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుపీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిమాచాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు +. సురేష్ రాజు మరియు దీ. నాగరత్నమ్మ సత్కరిస్తున్న ఉపాధ్యాయులు మరియి విద్యార్థులు. పాల్గొన్నారు

# విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**– కృషి, పట్టుదల, తపనతోనే విజయ శిఖరాలకు చేరుకోవచ్చు – ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి**





మనగళం, నంద్యాల : విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి, పట్టుదల, నేర్చుకోవాలనే తపనతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను స్వయంగా పరిశీలించి, పాఠ్యాంశాలపై విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో పాఠ్యాంశాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన సూచనలు, సలహాలను విద్యార్థులకు తెలిపారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలబెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతకుముందు సావిత్రిబాయి ఫూలే 195వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి రోజుల్లో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతున్న నేపథ్యంలో ముందుండాలంటే సరైన ప్రణాళికతో పట్టుదలగా చదవాలని సూచించారు. నేర్చుకోవాలనే తపనతో పాటు సానుకూల దృక్పథం కూడా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు లోకేష్, షారా లను మోమెంటో, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పీఓ నిత్యానంద రాజు, పాఠశాల ప్రిన్సిపల్ పి.ఎన్. మల్లికార్జునప్పతో పాటు ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయకపోతే ఏమవుతుంది?




హైదరాబాద్ 03-01-2026 మనగలం : ఆదాయపు పన్ను శాఖ పాన్ కార్డును ఆధార్ నంబర్‌తో అనుసంధానించాలని ఎన్నోసార్లు స్పష్టం చేసినప్పటికీ ఇప్పటికీ కొంతమంది ఈ ప్రక్రియ పూర్తి చేయలేదు. అయితే పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయకపోతే తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆధార్‌తో లింక్ కాని పాన్‌ను నిష్క్రియాత్మకంగా పరిగణిస్తారు. అటువంటి పాన్ చెల్లుబాటు కాకుండా పోయి ఎలాంటి ఆర్థిక లావాదేవీలకు ఉపయోగపడదు.పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయని పక్షంలో కొత్త బ్యాంకు ఖాతా తెరవడం సాధ్యం కాదు. డీమ్యాట్ ఖాతా ప్రారంభించలేరు. భారీ ఆర్థిక లావాదేవీలు చేయలేరు. రుణాలు పొందడం కష్టమవుతుంది. ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయలేరు. పన్ను రీఫండ్ పొందే హక్కు కోల్పోతారు. అంతేకాకుండా టిడీఎస్ రెండు రెట్లు కట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు వినియోగించకుండా నియంత్రించేందుకే ఈ లింకింగ్ విధానం తీసుకొచ్చినట్లు పన్ను శాఖ అధికారులు వివరిస్తున్నారు.ఇప్పటికీ పాన్‌ను ఆధార్‌తో లింక్ చేసుకునే అవకాశం ఉంది. ఆలస్య రుసుము చెల్లించి లింక్ చేసిన వెంటనే పాన్ మళ్లీ యాక్టివ్ అవుతుంది. అయితే లింక్ చేసే వరకు పాన్ పూర్తిగా పనిచేయని స్థితిలోనే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కాబట్టి ఆలస్యం చేయకుండా వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు.పాన్ ఆధార్‌తో లింక్ అయిందో లేదో తెలుసుకోవడానికి ఆదాయపు పన్ను శాఖ ఈ ఫైలింగ్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి లింక్ ఆధార్ స్థితి అనే ఎంపికను ఎంచుకుని పాన్, ఆధార్ నంబర్లు నమోదు చేయవచ్చు. అలాగే మొబైల్ ద్వారా సందేశం పంపి కూడా స్థితిని తెలుసుకునే సదుపాయం కల్పించారు. పన్ను చెల్లింపుదారులు తమ ఆర్థిక భద్రత కోసం ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

# జ్ఞానాన్ని పరిచయం చేసే రోజు

డెస్క్, జనవరి 3,మనగలం :జాతీయ ట్రివియా దినం అనేది కేవలం ప్రశ్నలుసమాధానాలతో సరదాగా గడిపే రోజు మాత్రమే కాదు. ఇది మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మరింత ఆసక్తిగా అర్థం చేసుకునే అవకాశం కల్పించే రోజు. కొన్ని దేశాల్లో ప్రతి సంవత్సరం జనవరి 4న ఈ దినాన్ని నిర్వహిస్తూ, సామాన్య జ్ఞానం పట్ల ప్రజల్లో ఆసక్తిని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. చిన్న విషయాలుగా అనిపించే అంశాలే మన ఆలోచనల్ని ఎంతగా విస్తరించగలవో ఈ రోజు గుర్తుచేస్తుంది.ట్రివియా అంటే పెద్దపెద్ద పాఠాలు కాదు. రోజూ మనం వినే, చూసే, చదివే విషయాల వెనుక ఉన్న చిన్న కానీ ఆసక్తికరమైన సమాచారం. ఒక దేశ రాజధాని పేరు, ఒక శాస్త్రీయ ఆవిష్కరణ వెనుక కథ, ఒక చారిత్రక సంఘటనలోని విశేషం ఇవన్నీ ట్రివియాగా మారుతాయి. ఈ చిన్న సమాచారమే మన జ్ఞానానికి కొత్త కోణాలు జోడిస్తుంది.ఈ దినం ముఖ్యంగా విద్యార్థులు, యువతకు ఎంతో ఉపయోగకరం. పుస్తకాలతో బరువెక్కిన చదువుకు భిన్నంగా, సరదాగా నేర్చుకునే మార్గాన్ని ట్రివియా చూపిస్తుంది. ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతూ, తెలియని విషయాలను తెలుసుకుంటూ, సహజంగానే నేర్చుకునే ప్రక్రియ జరుగుతుంది. ఇది జ్ఞాపకశక్తిని, ఆలోచనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.ట్రివియా దినం మరో ముఖ్యమైన అంశం జిజ్ఞాస. మనకు తెలియని విషయం ఎదురైనప్పుడు “ఎందుకు?” “ఎలా?” అనే ప్రశ్నలు పుడతాయి. ఆ ప్రశ్నలే జ్ఞానానికి బాటలు వేస్తాయి. జాతీయ ట్రివియా దినం ఈ జిజ్ఞాసను ప్రోత్సహిస్తూ, నేర్చుకోవడం జీవితాంతం కొనసాగాల్సిన ప్రక్రియ అని గుర్తుచేస్తుంది.సామాన్య జ్ఞానం అనేది కేవలం పరీక్షలకు మాత్రమే పరిమితం కాదని ఈ రోజు స్పష్టం చేస్తుంది. అది మన దైనందిన జీవితంలోనూ ఎంతో ఉపయోగపడుతుంది. వార్తలను అర్థం చేసుకోవడం, సమాజంలో జరుగుతున్న మార్పులను గ్రహించడం, ఇతరులతో చర్చల్లో పాల్గొనడం ఇవన్నీ సామాన్య జ్ఞానంతోనే సాధ్యమవుతాయి.ఈ దినోత్సవం కుటుంబాలు, స్నేహితులు కలిసి గడిపే సమయాన్ని కూడా అర్థవంతంగా మారుస్తుంది. ఇంట్లోనే చిన్న చిన్న ప్రశ్నలతో ఆటలు ఆడటం, పిల్లలతో కలిసి కొత్త విషయాలు తెలుసుకోవడం ద్వారా సంబంధాలు మరింత బలపడతాయి. జ్ఞానం పంచుకోవడం ఒక ఆనందంగా మారుతుంది.టెక్నాలజీ యుగంలో సమాచారం అపారంగా లభిస్తున్నా, దాన్ని సరైన విధంగా గ్రహించడం సవాలుగా మారింది. ట్రివియా దినం సమాచారాన్ని ఆసక్తికరంగా, సులభంగా అర్థమయ్యేలా చేస్తుంది. చిన్న చిన్న అంశాల ద్వారా పెద్ద ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది.జాతీయ ట్రివియా దినం ఇచ్చే మరో సందేశం వినయము. ఎంత తెలుసుకున్నా ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉందన్న భావనను ఇది కలిగిస్తుంది. అదే నిజమైన జ్ఞానానికి తొలి మెట్టు. తెలియని విషయాన్ని తెలుసుకోవాలనే తపనే వ్యక్తిని ముందుకు నడిపిస్తుంది.ఈ రోజు మనందరికీ ఒక ప్రశ్న వేస్తుంది. మనం చివరిసారిగా ఎప్పుడు ఏదైనా కొత్త విషయం తెలుసుకున్నాం? నేర్చుకోవడం ఆగిపోయిందా, లేక ఇంకా కొనసాగుతుందా? ఈ ఆత్మపరిశీలన మన జీవితాన్ని మరింత చైతన్యవంతంగా మార్చగలదు.చివరికి, జాతీయ ట్రివియా దినం మనకు చెప్పేది ఒక్కటే. నేర్చుకోవడం భారంగా కాదు, ఆనందంగా ఉండాలి. చిన్న విషయాల పట్ల ఆసక్తి పెంచుకుంటే, జ్ఞానం సహజంగానే విస్తరిస్తుంది. ఆ జ్ఞానమే వ్యక్తిని, సమాజాన్ని ముందుకు నడిపించే నిజమైన శక్తి

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. మహాశివరాత్రి పర్వదినం ఫిబ్రవరి 15తేదీన రానున్నది. 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు ఈరోజు (03.01.2026) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మరియు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో, ధర్మకర్తల మండలి సహకారంతో మహాశివరాత్రి ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను కూలంకుషంగా చర్చించారు. ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విభాగాలు కూడా ఇప్పటికే రూపొందింపజేసుకున్న ప్రణాళికను అనుసరించి ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8న ప్రారంభమవుతున్నప్పటికీ భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పనులు పూర్తి నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోట కూడా అవకాశం మేరకు 20 నుండి30 శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైనచోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అటవీశాఖ వారి సహకారంతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన ప్రాంగణం ఉండేటట్లుగా పైప్‌పెండాల్స్, షామియానాలు మొదలైనవాటిని వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలన్నారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. క్యూలైన్లన్నీ దృఢంగా ఉండేవిధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు ( మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు) అవసరమైన అన్ని మరమ్మతులు చేయించి వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మంచినీటిసరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటిసరఫరా సామర్థ్యాన్ని, బ్రహ్మోత్సవాలలో క్షేత్రానికి వచ్చే భక్తులరద్దీని బేరీజు వేసుకుంటూ తగు ముందస్తు జాగ్రత్తలో నీటిసరఫరా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైనచోట్ల అదనపు కుళాయిలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు. గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి, ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగు ఏర్పాట్లు, సామాన్లు భద్రపరుచుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, భద్రతా విభాగం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈసారి అదనపు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులు అధికసంఖ్యలో ఉండాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీమెష్ (రక్షణ కంచె), పాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాట్లు, పాతాళగంగమెట్లమార్గంలో అవసరమైన మరమ్మతులు మొదలైనవాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సరం లడ్డు ప్రసాదాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి తగినన్నీ లడ్డు ప్రసాదాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వున్న కౌంటర్లకు అదనంగా మరో 20 లడ్డుకౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 30 లడ్డు ప్రసాదాలకౌంటర్లు అందుబాటులో ఉంచాలన్నారు.



# శ్రీశైల గిరిప్రదక్షిణ





మనగళం శ్రీశైలం ఈ రోజు (02.01.2026) సాయంత్రానికి పౌర్ణమి ఘడియలు రానున్న కారణంగా దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది. ఈ రోజు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

# లక్షకుంకుమార్చన



మనగళం శ్రీశైలం : ఈ రోజు (02.01.2026) సాయంత్రానికి పౌర్ణమి ఘడియలు రానున్న కారణంగా శ్రీ అమ్మవారికి లక్షకుంకుమార్చన జరిపించబడుతోంది. ఈ లక్షకుంకుమార్చనలో భక్తులు పరోక్షసేవగా పాల్గొనే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 15మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరిపించుకుంటున్నారు.

ఇందులో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిస్సా, పాండిచ్చేరి తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ పూజలను నిర్వహించుకుంటున్నారు.కాగా లక్షకుంకుమార్చనలో ముందుగా పూజాసంకల్పం పఠించబడుతుంది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహా గణపతి పూజను నిర్వహించడం జరుగుతుంది. అనంతరం లక్ష కుంకు మార్చన జరిపించబడుతుంది.కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్చించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కొంటున్నారు. ఈ లక్షకుంకుమార్చన జరిపించుకోవడం వలన కష్టాలు తొలగిపోతాయని, సర్వశుభాలు కలుగుతాయని, అభీష్టాలు సిద్ధిస్తాయని, సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, సంసారం వృద్ధిలోకి వస్తుందని, సంతాన సౌఖ్యం కలుగుతుందని, పూర్వ జన్మ దోషాలు తొలగి పోతాయని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునే ందుకువీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది. ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవా రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును ఉుఉు.ంతీఱ- ఖఱశ్రీఉనవఉుర్ష్టఉఱఎ.శీతీస్త్ర లేదా ఖఉజ్వఎఉూశ్రీవం.ఖఉూ.స్త్రశీఉ.ఱఅ ద్వారా చెల్లింపు చేయవచ్చు.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్రం ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 లను సంప్రదించవచ్చును.



# వార్షిక ఆరుద్రోత్సవం నేడు ఘనంగా మల్లికార్జున స్వామి కి వేడుకలు





మనగళం శ్రీశైలం c సంప్రదాయబద్ధంగా వార్షిక ఆరుద్రోత్సవంc నిన్న రాత్రి శ్రీస్వామివార్లకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, c ఈ రోజు వేకువజామున శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తుల ఉత్తర ద్వార దర్శనం, c ఉత్సవంలో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ, గ్రామోత్సవంధనుర్మాసంలో వచ్చే ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఈ రోజు ( 03.01.2026) శ్రీ స్వామివారికి వార్షిక ఆరుద్రోత్సవం నిర్వహించబడింది.

ఈ ఆరుద్రోత్సవాన్ని ప్రతి నెలలో మాసోత్సవంగా నిర్వహిస్తుండగా, ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున మాత్రం వార్షిక ఆరుద్రోత్సవంగా జరిపించబడుతోంది.

ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని నిన్న (02.01.2026) రాత్రి శ్రీ స్వామివారికి మహాన్యాసపూర్వక లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన నిర్వహించబడ్డాయి. ఈ రోజు (03.01.2026) తెల్లవారుజామున శ్రీ స్వామివార్ల ప్రాత:కాల పూజల అనంతరం ఉత్సవంలో భాగంగానే నందివాహన సేవ, స్వామివార్ల ఉరేగింపు జరిపించబడ్డాయి.

కాగా ఈ ఉత్సవంలో భాగంగా నిన్న (02.01.2026 ) రాత్రి గం.10.00లకు ఉత్సవం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా గణపతిపూజ జరిపించబడింది. తరువాత లోక కల్యాణం కోసం నిర్వహించబడే ఈ ఉత్సవ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికి సుఖసంతోషాలు కలగాలని, సంకల్పం చేయబడింది. అనంతరం మహన్యాసాన్ని జరిపి శ్రీ స్వామివారికి లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం జరిపించబడింది. పంచామృతాలతోనూ, పలు ఫలరసాలతోనూ, ఆలయప్రాంగణంలోని మల్లికాగుండ పుణ్యజలంతోనూ ఈ అభిషేకం ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది.

తరువాత స్వామివారికి అన్నాభిషేకం జరిపించబడింది. అనంతరం పలు రకాల పుష్పాలతో, బిల్వదళాలతో స్వామివారికి విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ రోజు ( 03.01.2026) వేకువజామున గం.3.00లకు మంగళవాయిద్యాల అనంతరం గం. 3.30 ని!!లకు సుప్రభాతసేవ, నిర్వహించబడింది. తరువాత శ్రీ స్వామివార్లకు ప్రాత:కాలపూజలను జరిపించిన అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తరముఖంగా వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. తరువాత ఉత్సవమూర్తుల ఉత్తరద్వార దర్శనం కల్పించబడింది. అ న ం త ॅ ॅ ం నందివాహన సేవ జరిపించబడింది.

తరువాత గ్రామోత్సవం జరిపించబడింది. కాగా ప్రతీ ఉత్సవంలో ఆలయ మహాద్వారమైన తూర్పుద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళే స్వామిఅమ్మవార్లు సంవత్సరంలో రెండు పర్యాయాలు మాత్రమే ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళడం విశేషం. ముక్కోటి ఏకాదశి రోజున మరియు శివముక్కోటి రోజున (వార్షిక ఆరుద్రోత్సవం రోజున) ఈ విధంగా శ్రీస్వామిఅమ్మవార్లు ఆలయ ఉత్తరద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్తారు.గ్రామోత్సవం తరువాత కూడా భక్తులు స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు వీలుగా ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున (బలిపీఠం సమీపంలో) వేంచేబు చేయించడం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభమైన తరువాత భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరిగింది.స్వర్ణరథారూఢులైన స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఈ రోజు (03.01.2026) స్వర్ణరథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమములో పలు కళా బృందాల కోలాటం, తాళం భజన, డోలు వాయిద్యం మొదలైన కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు.ం

# అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం

మనగళం శ్రీశైలం శ్రీ కె. శ్రీవినోద్, పల్నాడు వారు ఈ రోజు ( 02.01.2026) అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ2,04,000/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు పి. దేవికకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.






Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.